# మళ్ళీ వచ్చిన మధుర క్షణం

"మరి...." నవ్వుతా డతను.

వొద్దన్నట్లుగా తల పంకించింది. ఆమె కళ్ళల్లోకి చూడలేక పోతున్నాడు. దృష్టి, కనుబొమ్మల మీదికి మరల్చాడు. ఆమె కళ్ళు తనని నిలబెట్టివేస్తే, కనుబొమ్మలు కట్టిపడేస్తాయి. మళ్ళా మరొకసారి చూశాడు ఆమె నోరు....ఆ ముక్కు కింద వొయ్యారంగా తిరిగిన వొంకర, చల్లటి ఇసుకమధ్య నీటిలోకి జారిపోయిన పిల్లకాల్వ దిగవిడిచిన వొంపులా, ఆ బుగ్గకింద నవ్వు, పొదిగిన వొంపు. కాసేపు ఆ కంఠంకేసి చూస్తాడు. మెడలో గొలుసు పై నీడలో తళుకు, లేతచర్మం వెనక ఏవేవో అమాయక నరాల కదలిక—వేలుతో స్పృశిస్తే విలివిపొయ్యే వాద్య సమ్మేళనం....మెడచుట్టూ వాలిన జడని మరొకసారి చూడగలడా! అడవిలో చెట్ల కొమ్మల నడుమ ఇరుక్కున్న ఎర్ర గాలి పటంలా ఆ వొక్క పువ్వు—వొంటి నక్షత్రం కన్ను మీటినట్లు, పూవునడుమ పచ్చరేకుని పీడించి పూడగొట్టిన ఎఱుపురంగు ఎంత దట్టమైందో!

"మరి....వెళ్ళనా?"

అతని చెయ్యి ఆమె రెండుచేతులమధ్య చిక్కుకుంది ఆ పట్టులో బలంలేదు-చెయ్యితీసే యత్నంచేస్తే ఇట్టే ఒచ్చేస్తుంది; కాని తియ్యగలడా? తీస్తే తీరా వొచ్చేస్తే, ఎంతబాధ....ఆమె పట్టు సడలిస్తే చెయ్యి వొచ్చేసిందా? తానుచెయ్యిలాగితే పట్టు సడలిందా? ఆ చేతులు....ఆ వేళ్ళు-నాడుల కొట్టుకుంటూ, గ్రుడ్డు లోపలున్న ప్రాణిలా సజీవమై సందడిచేస్తూ-ఏదో కొత్త వేడిపొంగులా తన అరచేతి వేడిని దట్టించేస్తూ....

కళ్ళతో సంజ్ఞ చేసింది. వెళ్ళమనా? వొద్దనా? అర్థంలేని సంజ్ఞల లేకేం? అప్పుడే వెళ్ళిపోతావా? అన్నభావం ఆచూపులో, కనుబొమ్మల కదలికలో. చేతివేళ్ళ బిగిలో పొరలు పొరలుగా అతన్ని కమ్మివేస్తోంది-భాష, మాటలు ధ్వని, క్రియలో అంతమైనట్లు మరొక్కసారి అతని కళ్ళల్లో చూసింది-తీక్షణంగా, అన్ని అవయవాలలోని శక్తి అంతా ఆ

చూపులో జారబడినట్లు ఆమె చేతులు పట్టువిడిచేశాయి అతని చెయ్యి, గాలి స్తంభించగా దిగిన గాలిపటంలా, విడిపోయి, వ్రేలాడింది. ఆ చెయ్యిని ఏంచెయ్యాలో అతనికి తెలియడంలేదు.

"మళ్ళీ ఎప్పుడు?"

స్వప్నంలో విన్న సంగీతంలాంటిది ఆ కంఠధ్వని.

"ఏమో!"

"అమ్మో!"

ఆ అమ్మో అనడం అంత అద్భుతంగా వుంటుందని అతనికి ఇది వరలో తెలియదు. కింది పెదవి మధ్యకి వొంగి, పైది పైకి అరసున్నలా ఆక్రమించి, గడ్డంకింద ఆ నొక్కుని నొక్కిపెట్టి, ఎక్కడో మూలనక్కిన ఆ ధ్వనిని, ఆ రెండు మాటల్లోకే బిగించి, పైకి తన చెవిదగ్గరగా ఒచ్చిన ఆ క్రియ అద్భుతం.

అతన్ని చూడలేకపోయింది. అతని కళ్ళల్లో అస్పష్టమైన తడి-తనని ముంచివేసే సుడిగుండంలా పరిణమించే ముందు, తనే దూరంగా తొలగాలి. పక్కమీదికి వాలిపోయింది. మొహంఅటు తిప్పేసుకొని, చేతులతో కప్పేసుకొని పడుంది. అతను అక్కడే ఉన్నట్లు తనకి తెలుసు చిత్రం-వెళ్ళాడా? అడుగుల చప్పుడా? శ్వాస తీస్తున్నాడా? ఏంచేస్తున్నాడు? కలవరంతో కనురెప్పలు పైకికిందికీ ఆగిపోతున్నాయి. వాటివెనక తడికి పాప పైనుండి వూదిరావడంలేదు. పక్కకి తిరిగింది, చేతులు మెడకింద ఉన్నాయి; గాజులు గలగల్లాడాయి చెయ్యితీసి మొహాన అడ్డంగా వేసుగుంది, చీకటిని చీల్చే మెరుపులా. కళ్ళుమూసుకుంది. ఏదో ఆకృతి తన నీడని ఆమెపై ప్రసరించినట్లుగా, నుదుటిపైన ఏదోస్పర్శ-కన్నెత్తి చూడలేదు. ఆ మాయ, కిందికి జరుగుతోంది, దేన్నో వెదుకుతూ. ఆమె నోటిమీదపడింది-పెదవులకి తగిలింది. తాకిడి తప్పించుకుంటూ అటూ ఇటూ కదుల్తోంది. తీవ్రంగా వెదుక్కుంటూ, తీక్షణంగా స్పర్శిస్తూ కలవర పెడుతున్నది. అతని పెదవులు-కన్నెత్తి చూడకుండానే కనుక్కుంది తాను వింతగా వుంది. తనలో ఏదో జరిగింది. కళ్ళు తెరిచి చూసింది-అతను

పొలందాటాడు-చెట్లుకింద వెడుతున్నాడు. చివాలున లేచి పరుగెత్తింది. అతను ఇంకా దూరంగా వెళ్ళిపోయ్యాడు. ముందున్న ఇంట్లో మండువా గదిదాటి, రోడ్డుమీదికే....

అయ్యో, తానెందుకు కళ్ళు మూసుగుంది? ఆ సమయంలో అతన్ని ఎందుకు చూడలేదు? అతని భుజంమీద చెయ్యి వెయ్యాలనిపించింది-నుదుటి మీద బింకంగా ఒంపులు తిరిగే ఆ తలవెంట్రుకల మధ్య తనవేళ్ళు పోనిచ్చి, చిటికిన వ్రేలుచూట్టూ, వాటిని చుట్టుకోవాలనుకుంటుంది. తనెందుకు అల్లా చెయ్యలేదు? చేతులు మొహాన అడ్డంగా వేసుగుని పరుంది-ఆ పెదవులుమాత్రం అతనికి అందిపొయ్యాయి. తను విదిలించింది.

ఆ మధురక్షణం మళ్ళా వొస్తే బాగుండును. చేతివేళ్ళతో అతని జుట్టును కదుపుదును, తన రెండుచేతులూ అతని మెడచుట్టూవేసి శిరస్సుని వక్షంపైన అదిమిపట్టును ఆదొక వింత పరిమళం; విచిత్రమైన స్పర్శ-తాను ఊహించిందీ, ఎరగనిదీ- మళ్ళా ఇప్పుడు లభిస్తేనా?

"బేబీ, బేబీ" అని పిలిచింది. చెల్లాయిని "బేబీ" అంటారు. దూరంగా చెట్లక్రింద ఆడుకుంటోంది. పిలిచింది చెల్లాయిని నిజమే-కాని ఆమెకు వినబడేటట్లు పిలవలేదు. బేబీ ఎందుకు? అర్థంలేదు,ఉద్రేకం చేసిన ప్రేలాపన ఆ పిలుపు ఆమె మనస్సు ఊగిపోతోంది. శరీరం తేలిపోతోంది. ఎగురుతూ, పాడుతూ, పరుగులెత్తాలనుంది. ఆమె చూసిన సినిమాలో, నాయిక అల్లాఎందుకు పాడుతూ, పరుగులెత్తుతుందో ఆమెకి తెలిసింది.

ఆ రెండురోజులూ రెండు క్షణాలుగా గడిచి పొయ్యాయి.

ఎట్లా గడిచాయి?

ఊహాలో లెక్కించుగోటానికి, లోపలికొచ్చి మంచం మీద వాలిపోయింది.

అతను రమాకాంతం; వరసకి బావ. చిన్నప్పుడు కలిసి గడిపారు. ఏటేటా రెండు రోజులొచ్చి వాళ్ళింట్లో గడిపి వెడుతూంటాడు. క్రితం ఏడురాలేదు-ఇంజనీరింగు చదువు పూర్తయి, మైసూరులో ఏదో ఫ్యాక్టరీలో

ట్రైనింగుట. రెండేళ్ళ క్రితంచూసినప్పుడు అతనెందుకో పరాయివాడులాగ కనబడ్డాడు. దానికి కారణం అతని కంఠంలో వొచ్చినమార్పు సన్నటి కీచు కంఠంతో చిన్నప్పుడు "స్నేహలతా"అని పూర్తిపేరుతో పిలిచేవాడు. రెండేళ్ళక్రితం చూసినప్పుడు కంఠం పెద్దదయి బొంగురోయింది. గడ్డం చేసుకున్న మరక చర్మంపైన అకు పచ్చగా కనబడింది. మెడకింద ఎముక లేచిన వదత ఇదివరకు తానెరగదు. చనువుగా వెనకటిమల్లె "బావా" అంటూ పరుగెత్తికెళ్ళి అతని వొళ్ళో కూర్చోలేకపోయింది. దట్టమైన నల్ల క్రాపింగు, మెడవెనక బాగా ఎదిగిన వెంట్రుకలు, చేతివేళ్ళ మీద కణతలు, ఎర్రగా విప్పుగుని వ్యాపించిన గోళ్ళపై బొత్తాం తీసినప్పుడు ఛాతీమీద చర్మాన్ని అంటిపెట్టుకున్న వెంట్రుకలు - రమాకాంతం వింతగా కనబడసాగాడు.

ట్రయినింగ్ పూర్తయి, బెంగుళూరులో ఉద్యోగమయింది వెడుతూ చూసి పోదామనొచ్చాడు మొన్న సాయంత్రం....అతనితో తన వివాహం స్థిరమైంది. ఉద్యోగంలోచేరి వీలుచూసుకుని శెలవుమీద రాగానే పెండ్లి....

ఎవ్వరికీ తెలీదు....బేబీతో ఎప్పుడన్నా అందేమో కూడా జ్ఞాపకం లేదు. ఆమెకి అతనంటే యిష్టమే. అతనికి తనంటే మరీ యిష్టమని తెలుసుకుంది ఈసారి. అతని వయస్సు ఇరవైనాలుగు-తనకంటే ఏడేళ్ళు పెద్ద. ఈడూ జోడూ-అన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు అందరూను. పెండ్లి స్థిరపరిచారు. ఆతన్ని తాను పూర్తిగా చూడలేదు. ఒచ్చిన రాత్రి కబుర్లు, భోజనం నిద్ర. నాన్నగారి స్నేహితుడు లక్ష్మయ్యతో రాజకీయాల చర్చ. లక్ష్మయ్య అల్లుడికి అరొందలు జీతంట అవుతే ఎవడికి గొప్ప! బావని కబుర్లలోపెట్టి తనతో మాట్లాడే అవకాశం చిక్కనీయకుండా - పెళ్ళాం ఎలా భరిస్తుందో ఈ లక్ష్మయ్యని.

మర్నాడు కూర తరుగుతోంటె, "నువ్వు-కూరలు కూడా తరుగుతావూ?" అని పలకరించాడు బావ. ఆశ్చర్యం చూపెడుతూ కళ్ళువొయ్యారంగా తిప్పుతాడు. ఆ పళ్ళు వరుసగా మెరుస్తూ అందంగా వుంటాయి.

కుడివైపున, పైపన్ను కొస్తంత చిన్నది-క్రమం తప్పి వెనక్కి వెళ్ళింది. అలా ఉండడము తనకి నచ్చింది ఆ కొస్త పన్ను వంకరతోనూ, అతనితో మరికొంచెం చనువుగా ఉండాలనిపిస్తుంది తనకి. తనేమీ మాట్లాడలేదు, నవ్వుతుంది పమిటకొంగు జారితే, చుట్టూ కప్పుకొని కొంగుచివర నోట్లో బిగించడం అతను తేరిపార చూస్తున్నాడు తనకి సిగ్గేసి, లేచి వెళ్ళిపోయింది. హాల్లో కుర్చీలో కూర్చున్నారు. పెద్దయ్యకాపుతో కబుర్లు చెబుతూ, పత్రిక చదువుతూ, గదిలో అటూ, ఇటూ తను మసిలినప్పుడల్లా అతను తనకేసి చూస్తున్నాడు. ఇటెళ్ళినప్పుడు అతని తల, అటొచ్చినప్పుడు అతని పాదాలూ, మళ్ళా వొచ్చినప్పుడు అతని చేతులూ మాసింది తాను-కాని మొత్తంగా మనిషినంతనీ బాగా చూడలేదు.

ఆ ఆవకాశం క్రితం సాయంత్రం చిక్కింది. పెద్దయ్యకాపు, బేబీ, తనూ, అతనూ, పక్కింటి రంగమ్మ కూతురూ, చెరువుదాటి నడుచుకుంటూ వెళ్ళి ఇంటి వెనక తోటలో చాపమీద కూర్చున్నారు. జామపళ్ళు తెచ్చారు. పైనున్న పల్చటి తొక్క తీసి, లోపలి గింజలు, గుజ్జు బయట పడేస్తున్నాడు బావ. పెద్దయ్యకాపు ఆశ్చర్యం ప్రకటించాడు. రంగమ్మ కూతురు పూలు తెచ్చింది. బేబీ బావ ఒళ్ళో తల ఆనించింది దాని జెడలో పూలు అమరుస్తున్నాడు బావ.

"ఇదిగో-మీ అక్క తల్లోవుంచు" అన్నాడు. పావుగంటసేపు కబుర్లయ్యాయి. సూర్యుడు అస్తమించాడు; చెట్లనీడలమధ్య కాంతి తగ్గిపోతూంది. బావ వంకరపన్ను కనబడ్డం లేదు. వెనక పాకలో సన్నిటి దీపం వుంది బావ చెయ్యి పుచ్చుకొని లాక్కొస్తోంది బేబీ పాకముందు మంచం మీద కూర్చున్నాడు బావ చెల్లాయి చెక్కిలి నిమురుతూ. రంగమ్మ కూతురు పెద్దయ్య వెళ్ళారు. దీపం ఆరింది.

"బేబీ, దీపం వెలిగించి పట్టుకురా-మీ అక్కకి భయం కాబోలు" అన్నాడు రమాకాంతం బావ.

"నాకేం భయంలేదు" అంది స్నేహలత.

"నాతో వొంటరిగా ఉండటం భయం అనుకున్నాలే...." అంటూ దీపం ఆమె చేతిలోంచి తీసుకోడంలో ఆమె మోచెయ్యి తగిలింది.

"అదుగో చందమామ....దీపం కూడా ఎందుకూ?" అంది స్నేహలత.

"నువ్వుండగా చందమామ కూడా ఎందుకులే" అన్నాడు. ఆ క్షణంలో అతన్ని పూర్తిగా చూసింది బాగా పరాయివాడుగా కన్పించాడు—మళ్ళా బాగా ఎరుగున్నా. పరాయివాడిలా ఎంత బాగా అన్నాడు! తనే మనాలో తెలిసింది కాదు.

మరోదీపం వెలిగించి తెచ్చింది చెల్లాయి. గాలివీస్తోంది ఆరిపోకుండా, పాకలో ఉయ్యాలబల్ల గొలుసుకి కట్టింది బేబి. గాలికి తన పమిట లేచి పడుతోంది. తను లాగి, మెడచుట్టు బిగించి పట్టుకుంది. ఇంతలో లోపల్నుంచి రమ్మని కేక. తన కళ్ళల్లోకి చూచి, నవ్వి, లోపలికెళ్ళాడు బావ. ఆ రాత్రంతా వాళ్ళతో కబుర్లు-తనతో మాట్లాడే అవకాశం లేదు.

ఐదు దాటింది. ఊహ తెగకుండా, ఇంటి పనులు చేసి వొచ్చి, మంచం మీద పడుకుంది స్నేహలత.

మళ్ళా జ్ఞాపకం చేసుకుంటోంది. ఇంక యీ ఉదయం తలంట్లు.... బట్టలు సర్దుకోవడం, పిండివంటలు, ప్రయాణ సన్నాహం, వీటితో మధ్యాహ్నం గడిచిపోయింది. తను పాకలో ఉయ్యాల బల్లమీద పడుకుని వారపత్రిక చూస్తోంది.

మధ్యాహ్నం మూడైంది. కొందరికి కాఫీలు, కొందరికి టీలు బావ సామాను సర్దుకున్నాడు. ఎద్దుబండిమీద స్టేషన్ కెళ్ళాలి నాలుగుమైళ్ళ లోపు. రైలు సాయంత్రం ఐదున్నరకి.

పాకలో కొచ్చాడు రమాకాంతం. తను లేచింది.

"నే కూర్చుంటే అగుతుందా? అంటూ ఉయ్యాలమీద కూర్చున్నాడు ఎదురుగా మడతమంచంమీద తాను కూర్చుంది. ఎత్తుమంచం, ఆమె కాళ్ళు నేలని అనక వ్రేల్లాడుతున్నాయి. చీరమడతలు మడమల మీదికి లాక్కుంటోంది. బేబి రైలింజన్‌లా కూస్తూ ఉయ్యాల చుట్టు పరుగెడుతోంది.

"నేను గార్డుని. రైలుని ఆపుతున్నాను" అని జేబురుమాలు ఊపుతూ నిలపమని సంజ్ఞ చేశాడు. బేబీని తన వొళ్ళోకి తీసుకున్నాడు.

"ఇంజన్‌కి నీళ్ళు పొయ్యాలిగా, ఇదిగో" అని కప్పులో టీ పోసి దానిచేత తాగిస్తున్నాడు.

"అమ్మో వేడి! నషాలం అంటుతోంది" అని నెత్తి బాదుకుంది బేబీ. చల్లారపెట్టి మరో కప్పులో సగంపోసి స్నేహలత కిచ్చాడు.

"ఇప్పుడే తాగానుగా."

"నువ్వు రైల్లో ప్రయాణీకురాలవు, పుచ్చుకోవాలి" అన్నాడు. తను తీసుకుంది.

"ఈ ఇంజెన్ చెప్పినమాట వినడం లేదు" అంటూ, బేబీ బుగ్గలు, మెలిపెడుతున్నారు. దాని ముక్కుకొనని పైకీ కిందకీ ఆడిస్తున్నాడు. బుగ్గలూ, మూతీ అటూ ఇటూ కదిపి, మొహం ఎంత వికృతంగా అవు తుందో చూసి వినోదిస్తున్నాడు.

అవన్నీ తనకోసం చేస్తున్నట్లనిపించింది. తన మొహం తడిమి చూసుకుంది.

"మరి వెళ్ళిరానా?" అన్నాడు లేచే ప్రయత్నం చేస్తూ.

ఏమనాలి? సిగ్గేసింది. అతన్ని చూడలేకపోతోంది. నిశ్శబ్దం. బేబీ పరుగులెడుతోంది.

"బండివాడొచ్చాడేమో చూసిరా" అన్నాడు. బేబీ వెళ్ళింది.

"మరి...." లేచాడు, మాటల్లేవు.

"మరి....వెళ్ళ...."

తన మంచంమీద వాలిపోయింది. అటు తిరిగింది. అతని కళ్ళలో తడి.... తన కంటిరెప్పలకింద తడి.... పక్కకి తిరిగి పడుకుంది, కళ్ళు గట్టిగా మూసుకుంది. వెళ్ళాడా? అడుగుల చప్పుడేదీ? అతని ఉనికి నీడ ఒత్తిడి కనురెప్పలకింద వొక మాయలా వ్యాపిస్తోంది. మోచెయ్యి మొహా నికి అడ్డంగా వేసుకుని పడుంది. నడుమ నోరు కనిపిస్తోంది, చీకట్లో చలి కాగటకి మల్లె. ఏదో శక్తి ఆమె మొహాన వాల్తోంది. నుదిటి మీద....

ప్రైవింగుట. రెండేళ్ళ క్రితంచూసినప్పుడు అతనెందుకో పరాయివాడులాగ కనబడ్డాడు. దానికి కారణం అతని కంఠంలో వొచ్చినమార్పు సన్నటి కీచు కంఠంతో చిన్నప్పుడు "స్నేహలతా"అని పూర్తిపేరుతో పిలిచేవాడు. రెండేళ్ళక్రితం చూసినప్పుడు కంఠం పెద్దదయి బొంగురోయింది. గడ్డం చేసుకున్న మరక చర్మంపైన ఆకు పచ్చగా కనబడింది. మెడకింద ఎముక లేచిన మడత ఇదివరకు తానెరగదు. చనువుగా వెనకటిమల్లె "బావా" అంటూ పరుగెత్తికెళ్ళి అతని వొళ్ళో కూర్చోలేకపోయింది. దట్టమైన నల్ల క్రాపింగు, మెడవెనక బాగా ఎదిగిన వెంట్రుకలు, చేతివేళ్ళమీద కణుతలు, ఎర్రగా విప్పుగుని వ్యాపించిన గోళ్ళపై బొత్తాం తీసినప్పుడు ఛాతీమీద చర్మాన్ని అంటిపెట్టికున్న వెంట్రుకలు - రమాకాంతం వింతగా కనబడసాగాడు.

ట్రయినింగ్ పూర్తయి, బెంగుళూరులో ఉద్యోగమయింది. వెడుతూ చూసి పోదామనొచ్చాడు మొన్న సాయంత్రం....అతనితో తన వివాహం స్థిరమైంది. ఉద్యోగంలోచేరి వీలుచూసుకుని శెలవుమీద రాగానే పెండ్లి....

ఎవ్వరికీ తెలీదు....బేబీతో ఎప్పుడన్నా అందేమో కూడా జ్ఞాపకం లేదు. ఆమెకి అతనంటే యిష్టమే. అతనికి తనంటే మరీ యిష్టమని తెలుసుకుంది ఈసారి. అతని వయస్సు ఇరవైనాలుగు-తనకంటే ఏడేళ్ళు పెద్ద. ఈడూ జోడూ-అన్నీ సక్రమంగా ఉన్నాయన్నారు అందరూను. పెండ్లి స్థిరపరిచారు. అతన్ని తాను పూర్తిగా చూడలేదు. వచ్చిన రాత్రి కబుర్లు, భోజనం నిద్ర. నాన్నగారి స్నేహితుడు లక్ష్మయ్యతో రాజకీయాల చర్చ. లక్ష్మయ్య అల్లుడికి ఆరొందలు జీతంట. అవుతే ఎవడికి గొప్ప! బావని కబుర్లలో పెట్టి తనతో మాట్లాడే అవకాశం చిక్కనీయకుండా - పెళ్ళాం ఎలా భరిస్తుందో ఈ లక్ష్మయ్యని.

మర్నాడు కూర తరుగుతోంటె, "నువ్వు-కూరలు కూడా తరుగుతావూ?" అని పలకరించాడు బావ. ఆశ్చర్యం చూపెడుతూ కళ్ళువాయ్యారంగా తిప్పుతాడు. ఆ పళ్ళు వరుసగా మెరుస్తూ అందంగా వుంటాయి.

కుడివైపున, పైపన్ను కొస్తంత చిన్నది-క్రమం తప్పి వెనక్కి వెళ్ళింది. అలా ఉండడము తనకి నచ్చింది ఆ కొస పన్ను వంకరతోనూ, అతనితో మరికొంచెం చనువుగా ఉండాలనిపిస్తుంది తనకి. తనేమీ మాట్లాడలేదు, నవ్వుతుంది పమిటకొంగు జారితే, చుట్టూ కప్పుకొని కొంగుచివర నోట్లో బిగించడం అతను తేరిపార చూస్తున్నాడు తనకి సిగ్గేసి, లేచి వెళ్ళిపోయింది. హాల్లో కుర్చీలో కూర్చున్నారు. పెద్దెయ్యకాపుతో కబుర్లు చెబుతూ, పత్రిక చదువుతూ, గదిలో అటూ, ఇటూ తను మసిలినప్పుడల్లా అతను తనకేసి చూస్తున్నాడు. ఇటెళ్ళినప్పుడు అతని తల, అటొచ్చినప్పుడు అతని పాదాలూ, మళ్ళా వొచ్చినప్పుడు అతని చేతులూ చూసింది తాను-కాని మొత్తంగా మనిషినంతనీ బాగా చూడలేదు.

ఆ అవకాశం క్రితం సాయంత్రం చిక్కింది. పెద్దెయ్యకాపు, బేబీ, తనూ, అతనూ, పక్కింటి రంగమ్మ కూతురూ, చెరువుదాటి నడుచుకుంటూ వెళ్ళి ఇంటి వెనక తోటలో చాపమీద కూర్చున్నారు. జామపళ్ళు తెచ్చారు. పైనున్న పల్చటి తొక్క తివి, లోపలి గింజలు, గుజ్జు బయట పడేస్తున్నాడు బావ. పెద్దెయ్యకాపు ఆశ్చర్యం ప్రకటించాడు. రంగమ్మ కూతురు పూలు తెచ్చింది. బేబీ బావ ఒళ్ళో తల ఆనించింది దాని జెడలో పూలు అమరుస్తున్నాడు బావ.

"ఇవిగో-మీ అక్క తల్లోపుంచు" అన్నాడు. పావుగంటసేపు కబుర్లయ్యాయి. సూర్యుడు అస్తమించాడు; చెట్లనీడలమధ్య కాంతి తగ్గిపోతూంది. బావ ఒంకరపన్ను కనబడ్డం లేదు. వెనక పాకలో సన్నిటి దీపం వుంది బావ చెయ్యి పుచ్చుకొని లాక్కొస్తోంది బేబీ పాకముందు మంచం మీద కూర్చున్నాడు బావ చెల్లాయి చెక్కిలి నిమురుతూ. రంగమ్మ కూతురు పెద్దెయ్య వెళ్ళారు. దీపం ఆరింది.

"బేబీ, దీపం వెలిగించి పట్టుకురా-మీ అక్కకి భయం కాబోలు" అన్నాడు రమాకాంతం బావ.

"నాకేం భయంలేదు" అంది స్నేహలత.

"నాతో వొంటరిగా ఉండటం భయం అనుకున్నాలే...." అంటూ దీపం ఆమె చేతిలోంచి తీసుకోడంలో ఆమె మోచెయ్యి తగిలింది.

"అదుగో చందమామ....దీపం కూడా ఎందుకూ?" అంది స్నేహలత.

"నువ్వుండగా చందమామ కూడా ఎందుకులే" అన్నాడు. ఆ క్షణంలో అతన్ని పూర్తిగా చూసింది బాగా పరాయివాడుగా కన్పించాడు—మళ్ళా బాగా ఎరుగున్నా పరాయివాడిలా ఎంత బాగా అన్నాడు! తనే మనాలో తెలిసింది కాదు.

మరోదీపం వెలిగించి తెచ్చింది చెల్లాయి. గాలివీస్తోంది ఆరిపోకుండా, పాకలో ఉయ్యాలబల్ల గొలుసుకి కట్టింది బేబీ. గాలికి తన పమిట లేచి పడుతోంది. తను లాగి, మెడచుట్టు బిగించి పట్టుకుంది. ఇంతలో లోపల్నుంచి రమ్మని కేక. తన కళ్ళల్లోకి చూచి, నవ్వి, లోపలికెళ్ళాడు బావ. ఆ రాత్రంతా వాళ్ళతో కబుర్లు-తనతో మాట్లాడే అవకాశం లేదు.

ఐదు దాటింది. ఊహ తెగకుండా, ఇంటి పనులు చేసి వొచ్చి, మంచం మీద పడుకుంది స్నేహలత.

మళ్ళా జ్ఞాపకం చేసుకుంటోంది. ఇంక యీ ఉదయం తలంట్లు.... బట్టలు సర్దుకోవడం, పిండివంటలు, ప్రయాణ సన్నాహం, వీటితో మధ్యాహ్నం గడిచిపోయింది. తను పాకలో ఉయ్యాల బల్లమీద పడుకుని వారపత్రిక చూస్తోంది.

మధ్యాహ్నం మూడైంది. కొందరికి కాఫీలు, కొందరికి టీలు బావ సామాను సర్దుకున్నాడు. ఎద్దుబండిమీద స్టేషన్ కెళ్ళాలి నాలుగుమైళ్ళ లోపు. రైలు సాయంత్రం ఐదున్నరకి.

పాకలో కొచ్చాడు రమాకాంతం. తను లేచింది.

"నే కూర్చుంటే ఆగుతుందా? అంటూ ఉయ్యాలమీద కూర్చున్నాడు ఎదురుగా మడతమంచంమీద తాను కూర్చుంది. ఎత్తుమంచం, ఆమె కాళ్ళు నేలని అనక వ్రేల్లాడుతున్నాయి. చీరమడతలు మడమల మీదికి లాక్కుంటోంది. బేబీ రైలింజన్‌లా కూస్తూ ఉయ్యాల చుట్టు పరుగు లెడుతోంది.

"నేను గార్డుని. రైలుని ఆపుతున్నాను" అని జేబురుమాలు వూపుతూ విలపమని సంజ్ఞ చేశాడు. బేబీని తన వొళ్ళోకి తీసుకున్నాడు.

"ఇంజన్‌కి నీళ్ళు పొయ్యాలిగా, ఇవిగో" అని కప్పులో టీ పోసి దానిచేత తాగిస్తున్నాడు.

"అమ్మో వేడి! నషాలం అంటుతోంది" అని నెత్తి బాదుకుంది బేబీ. చల్లారపెట్టి మరో కప్పులో సగంపోసి స్నేహలత కిచ్చాడు.

"ఇప్పుడే తాగానుగా."

"నువ్వు రైల్లో ప్రయాణీకురాలవు, పుచ్చుకోవాలి" అన్నాడు. తను తీసుకుంది.

"ఈ ఇంజెన్ చెప్పినమాట వినడం లేదు" అంటూ, బేబీ బుగ్గలు, మెలిపెడుతున్నారు. దాని ముక్కుకొనని పైకీ కిందకీ ఆడిస్తున్నాడు. బుగ్గలూ, మూతీ అటూ ఇటూ కదిపి, మొహం ఎంత వికృతంగా అవుతుందో చూసి వినోదిస్తున్నాడు.

అవన్నీ తనకోసం చేస్తున్నట్లనిపించింది. తన మొహం తడిమి చూసుకుంది.

"మరి వెళ్ళిరానా?" అన్నాడు లేచే ప్రయత్నం చేస్తూ.

ఏమనాలి? సిగ్గేసింది. అతన్ని చూడలేకపోతోంది. నిశ్శబ్దం. బేబీ పరుగులెడుతోంది.

"బండివాడొచ్చాడేమో చూసిరా" అన్నాడు. బేబీ వెళ్ళింది.

"మరి...." లేచాడు, మాటల్లేవు.

"మరి....వెళ్ళ...."

తన మంచంమీద వాలిపోయింది. అటు తిరిగింది. అతని కళ్ళలో తడి.... తన కంటిరెప్పలకింద తడి.... పక్కకి తిరిగి పడుకుంది, కళ్ళు గట్టిగా మూసుకుంది. వెళ్ళాడా? అడుగుల చప్పుడేదీ? అతని ఉనికి నీడ ఒత్తిడి కనురెప్పలకింద వొక మాయలా వ్యాపిస్తోంది. మోచెయ్యి మొహానికి అడ్డంగా వేసుకుని పడుంది. నడుము నొప్పి కవిపిస్తోంది, చీకట్లో చలి కాగటకి మల్లె. ఏదో శక్తి ఆమె మొహాన వాల్తోంది. నుదిటి మీద....

తరువాత పెదవులమీద.... అమ్మో.... ఇప్పుడు ఇందాక: క్షణం క్రింద లేచి చూచేసరికి లేడు.

"బేబీ".... అని పిల్చింది. బేబీ ఎందుకు?

ఎవ్వరితో చెప్పుకోడానికి లేదు. తనకే అర్థం కావడంలేదు: తన ప్రమేయం లేకుండా, ఏదో జరిగింది; తను అందులో పాల్గొనలేదు. గాలి పటం ముందుకు సాగిపోయింది. తెగిన దారం తన చేతిలో వుండిపోయింది మధురక్షణాలు గతంలో కరిగిపొయ్యాయి.... అవి మళ్ళీ వాస్తే ఎంత బాగుంటుంది। తనలో వుప్పొంగిపోతున్న ఉద్రేకం; ఎగిరిపడుతున్న ఆవేశం, సుడిగుండం వెదుక్కుంటున్న కన్నీరు.... ఇవన్నీ తనవి;.... అతనితో పంచుకోదూ మళ్ళీ వాస్తే.... సాయంత్రం ఏడు దాటింది. బావ వెళ్ళి మూడు గంటలైంది. దిండుమీద రెండు బిందువులే.... మధురంగా డాగుపరిచాయి. నిద్రని కలతపరిచే శక్తిలేక జారిపోయిన ఆ రెండు కన్నీటిబిందువులు మళ్ళీ వాస్తేనా....

"అక్కా అక్కా; బావొచ్చాడు."

చివాలుని లేచి కూర్చుంది.

"అవును బావొచ్చాడు. రైలు దాటిపోయిందిట" అంటూంది బేబీ

కళ్ళు తుడుచుకుని ఆవులించి తేరిపారి చూస్తోంది స్నేహలత. కొంగు జారిపోయింది, జడ విడింది, ముంగురులు కళ్ళమీదికి జారాయి.... గాజులు వెనక్కి జరిగాయి, మెడలో గొలుసు వొంకరగా వ్రేల్లాడుతుంది.

ఎదురుగా నిలబడే వున్నాడు రమాకాంతం.... నిన్న సాయంత్రంకి మల్లె ఆకులనడుమ చందమామ; గాలికి రాలిపడుతున్న ఎండుటాకులు: సన్నటి దీపం వెలుగులో బావ మొహంలో నవ్వు.... అస్పష్టంగా మెరుస్తున్న ఆ చిన్ని వొంకరపన్ను.... పాపిటలేగి, నుదిటిమీదకి వ్రేల్లాడిన తల వెంట్రుకలు.... అతన్ని మొత్తంగా పూర్తిగా చూస్తోంది.

"అమ్మ స్నానానికి రమ్మంటోంది" అని బేబీ ముందింటిలోపలి కెళ్ళింది.

తనూ, బావా- చెట్ల ఆకుల గుసగుసలు, సూర్యుడు వ్రాసిన ప్రేమ లేఖను,చందమామ చించిపడేసినట్లూ, నీడలమధ్య తెగినవెన్నెలకాంతులు-

వారిద్దరిమధ్యా, ఎక్కడ స్థావరం ఏర్పరచుకోవాలో తెలియక తారట్లాడే మూగచూపులు.

"రైలు తప్పడం వొక వింతనుకో. నిత్యమూ అరగంట లేటయే మీవూరి రైలు యివాళ నాలుగు నిమిషాలు ముందుగానే వేంచేసింది. సరీ, మీవూరి రెండో మైలురాయి దాటగానే సంతజనం– ఆ జనాన్ని చీల్చుకొని బైటబడి రైలుగేటు దాటగానే తుర్రుమంది తిరుమలదేవి–

మొన్నొచ్చిన రైలింజన్ పేర్లే.... అంటూ, తిరుగు ప్రయాణాన్ని కూడా వర్ణిస్తున్నాడు కాంతం బావ. అతనికేసి చూస్తోంది. అతను చెప్పేది తనకి పూర్తిగా అర్థంఅవడంలేదు. అతని దుస్తులు నలిగాయి– అక్కడక్కడ మన్ను- గడ్డిపోచలు- ఎద్దుబండి చాపకిందదా-? కాలర్ దిగువునా, భుజాలకింద, ఎండుతూవున్న చమటడాగులా?

గాలికి జడలో పూలు వూడిపడ్డాయి. పైకితీసి దులుపుతున్నాడు, ఆమెతల వెనుకవైపుకి నడుస్తున్నాడు.

"స్నానానికి రమ్మంటున్నారు."

ఎవరిదో కేక. జడలో అమర్చిన ఆ పూలగుత్తి జారిపడింది- వెడుతున్నాడు వెళ్ళాడు. ఆ రాత్రంతా మళ్ళా రేపటి ప్రయాణం కబుర్లు.... మండువా గడిలో వెన్నెల ఓండు మీదికి జారుతూంటే నిద్రపోయాడు **రమాకాంతం.**

తెల్లవారింది. ఎనిమిదింటికే బావ ప్రయాణం. ఎట్లా అతనితో కలిపి మాట్లాడ్డం? వెనకనున్న పాకలోకి నాలుగైదుసార్లు వెళ్ళివొచ్చింది స్నేహలత. అతను అక్కడికి ఎల్లా వొస్తాడు? వొచ్చే మార్గం వుందా? బేబీని కదిపింది- ఏదో మిషమీద బావని అక్కడికి లాక్కెళ్ళి ఉయ్యాల మీద కూర్చోబెట్టు-

అమ్మయ్య- అతనే వెళ్ళాడు.

పెద్దయ్యతాత నడిగి వో డజను జామకాయలు తేగలవా, బారెడు జడగల వో బేబి" అని బేబికి పని పురమాయించి ఉయ్యాల బల్లమీద కూర్చున్నాడు. ఎదురుగా మడతమంచం వాల్చింది. వొక మూలగా వెళ్ళి కూర్చుంది స్నేహలత. కూర్చున్నచోట గొయ్యిడి, మంచం రెండోవైపు పైకి లేచి పడింది. లేచి, దానికి ఆనుకొని నిలబడింది.

"మరి.... వాక్యం నిర్మాణం అవడంలేదు. వెర్రి ఉద్రేకం, శ్వాసలో ఎగిరిపోయింది.

"మరి....నే వెళ్ళిరానా....?" అంటున్నాడు కాంతం.

ఒకడుగు ముందుకు వేసింది.

"ఈసారి వెళ్ళిరానా.... అనకూడదు- వెళ్ళడం రావడం జరిగినది గనక. వెడతాను.... అంటానేం?" అన్నాడు.

వెళ్ళిరా అనాలనుంది-రా అనగానే మళ్ళా రైలుతప్పి తిరిగి రమ్మన్నట్లవుతుందేమో. వెళ్ళు అంటే వెళ్ళిపో- అన్నట్లవుతుందేమో!

"మరి... అపులే...."

కాళ్ళు తడబడుతున్నాయి- తన రెండు చేతుల వేళ్ళూ, వాక దానిలో వొకటి బిగిసి విడిరావడంలేదు. మళ్ళా మంచంమీద వాలిపోయింది. మొహం అటు తిప్పేసుకొంది కళ్ళు గట్టిగా మూసుకుంది. కనురెప్పల కింద తడిలేదు. ఏదో వింత శక్తి.... తన నీడని, ఉనికిని మొహంపైన ప్రసరింప చేస్తున్నట్లు లేదు.

అతను వెళ్ళాడా? వెడుతున్నాడా? అడుగుల చప్పుడేది.... తన దగ్గర కొస్తున్నాడా?.... శ్వాసకాల్పేది? నరాల వాద్యబృందం ఏది? మొహంపైన చెయ్యి అడ్డంగా వేసుకుంది. ఆ చేతిపైన స్పర్శ ప్రారంభ మైందా.... నుదిటిని వెదుకుతూ, పెదవులమధ్య అంతర్ధానమైన ఆ తాకిడి ఛాయలేవీ? గట్టిగా మూసుకుంది కళ్లు. "ఇంద.... తిను."

కళ్లు తెరిచి చూసింది. జామకాయ పెడుతూంది బేబీ.

బావ వెళ్ళిపోయ్యాడు. ఈ సారి అంత దిగులు, అంత ఆరాటం లేదు. మళ్ళా తిరిగొస్తాడనా? మళ్ళీ వొచ్చింది. ఆ మధురక్షణం కాదా? గట్టిగా కళ్లుమూసుకొని, నిన్న సాయంత్రం అతను తిరిగొచ్చినప్పటి నుండి యీ ఉదయం అతను వెళ్ళేవరకూ జరిగినవాటిని ఊహించుకోవా లన్న తపనలేదు అతను రెండురోజుల క్రితం రావడం, నిన్న సాయంత్రం వెళ్ళడం.... ఆ ఉదంతం వూహించుకోవడంలో ఆనందం వుంది. మళ్ళీ వొచ్చిన మధురక్షణం తన కక్కుర్లేకపోయింది.

రచనకాలం : 1964 ఫిబ్రవరి 20, 21

ప్రచురణ : పుస్తక ప్రపంచం మార్చి 1964